RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం


తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

నగరంలో ఇక బోనాల సందడి



ఖరీఫ్ సాగు ఆలస్యమే!

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 2. సంచిక :290 శనివారం 06 జులై 2024 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



2లో

## తిరుమలరెడ్డిపల్లి గ్రామ వాసికి వరించిన కీలక పదవి

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా సీనియర్ ఐఏఎస్ అధికారి సుదర్శన్ రెడ్డి నియామకం



2లో

## త్వరలో జాబ్ కేలండర్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించి విడుదల చేస్తాం

# నేడు ప్రజా భవన్‌లో.. రేవంత్ రెడ్డి ,చంద్రబాబు భేటీ

- 9వ షెడ్యూల్‌లో 23, 10వ షెడ్యూల్‌లో
- 30 సంస్థలపై ఇంతకాలంగా కుదరని ఏకాభిప్రాయం
- విద్యుత్తు సంస్థలకు చెల్లించాల్సిన నిధులపైనా వివాదం
- ఈ అంశాలపై చర్చించనున్న ఇరు రాష్ట్రాల
- ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు
- నేడు ప్రజాభవన్‌లో కీలక సమావేశం



**ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా.. ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న ఆస్తుల విభజన, బకాయిల చెల్లింపు అంశాలపై చర్చించడానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తొలిసారి భేటీ కానున్నారు.**

**హైదరాబాద్,మనసాక్షి:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా.. ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న ఆస్తుల విభజన, బకాయిల చెల్లింపు అంశాలపై చర్చించడానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తొలిసారి భేటీ కానున్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు సమావేశం కానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తిచేసింది. ప్రధానంగా షెడ్యూలు-9, షెడ్యూలు-10లలో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశముంది. షెడ్యూలు-9లోని మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలా భిడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై ఇరురాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూలులోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేడ్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. విద్యుత్తు సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ రూ.7 వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ చెబుతోంది. తాను బాధ్యతలు చేపట్టాక విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అపరిష్కృతంగా ఉన్న అంశాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మార్చిలో సీఎం చొరవతో దిల్లీలో ఏపీభవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవల మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీ చిక్కుముడి వీడింది. ఇప్పటివరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30

మిగతా 2లో



2లో

## పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు

ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



2లో

## బిజెపి కొత్త అధ్యక్షుడి కోసం కసరత్తు !

కొలిక్కి రాని ఎంపిక వ్యవహారం

ఎవరికి వారే తీవ్రంగా ప్రయత్నాలు



2లో

## కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క లీగల్ నోటీసులు!

తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా వీడియో పెట్టారంటూ ఆరోపణ

## బ్రిటన్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

- ఘన విజయం దిశగా కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ
- ఓటమిని అంగీకరిస్తూ..
- అపజయాన్ని ఒప్పుకున్న సునాక్



2లో

## టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

- ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతల యత్నం
- అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు
- ప్రభుత్వ తీరును తప్పుపట్టిన హరీష్ రావు



2లో

## నీట్‌ను రద్దు చేయలేం..



సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ:,మనసాక్షి:నీట్ యూజీ పరీక్షను రద్దు చేయలేమని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పరీక్ష రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్ష గోప్యతకు భంగం కలిగినట్లు సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని పేర్కొంది. పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం న్యాయస్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేశామని.. ఈ అంశంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తెలిపింది. భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లేవని.. మొత్తం నీట్ పరీక్షను రద్దు చేయడం సరికాదని చెప్పింది.



## తీహార్ జైలులో? కవితతో కేటీఆర్, హరీష్‌రావు ములాఖత్


న్యూఢిల్లీ ,మనసాక్షి: ఢిల్లీ మద్యం కేసులో తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పాటు మాజీ మంత్రి హరీష్‌రావులు ములాఖత్ అయ్యారు. అరగంట పాటు సాగిన ములాఖత్‌లో ధైర్యంగా ఉండాలని.. కేసు విషయంపై న్యాయం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు బెయిల్ తిరస్కరించడంతో తదుపరి కార్యచరణకు సిద్ధం కాగా.. అన్నీ అంశాలపై ఆలోచించి ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. దీంతో పాటు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే విషయంపై హరీష్ రావు, కేటీఆర్.. కవితతో చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు కేటీఆర్, హరీష్ రావులు కవిత బెయిల్ కోసం ఢిల్లీలో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇప?్పటికే సుప్రీం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అంశంపై ఢిల్లీలో ప్రముఖ న్యాయవాదలతో కేటీఆర్, హరీష్ రావులు

చర్చించగా.. న్యాయవాదుల సలహా మేరకు సోమవారం సుప్రీం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు

చేసే అవకాశం ఉంది. అదే జరిగితే సుప్రీంకోర్టు సెలవులు ముగియగానే కవిత బెయిల్ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాం

- గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం
- ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుంది
- ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే లక్ష్యం
- చిట్ చాట్ లో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి



**అమరావతి,మనసాక్షి:** ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి.. కృష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి.. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది.. ఆ నీటిని వినియోగించుకుంటే దక్షిణాది మొత్తానికి నీటిని ఇవ్వొచ్చని తెలిపారు.కేంద్రం నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదు.. పదవుల కోసం డిమాండ్ చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాజ్ పేయి హయాంలో 7 మంత్రి పదవులు ఇస్తామన్న తీసుకోలేదు.. ఒక్క స్పీకర్ మాత్రమే తీసుకున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి అడగలేదు.. వాళ్ళు ఇస్తామనలేదని తెలిపారు. తమకిచ్చిన మంత్రి పదవుల పట్ల తాము సంతోషంగా ఉన్నామని అన్నారు. మరోవైపు.. ఐదేళ్ల జగన్ పాలన వల్ల అమరావతి ప్రాముఖ్యత తగ్గింది.. అమరావతికి ప్రాముఖ్యత తీసుకు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా కావాల్సిన మౌలిక వసతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. దశల వారిగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు చంద్రబాబు.ఐదేళ్లలో శాశ్వత అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపడతామని.. అందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతేకాకుండా.. మానవ వనరులను మూలధన వనరులుగా మార్చి సంపద సృష్టిస్తామని చెప్పారు. అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ.. మరోవైపు.. తెలంగాణ సీఎం రేవంత్ తో సమావేశంలో ఇరు రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు పరిష్కరించుకోవలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఇబ్బంది లేదు.

# త్వరలో జాబ్ కేలండర్



హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, నిరుద్యోగులందరికీ మేలు జరిగేలా త్వరలోనే నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించి జాబ్ కేలండర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలతో దాదాపు మూడు గంటలకు పైగా ఆయన సమావేశమయ్యారు.

## కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క లీగల్ నోటీసులు!

హైదరాబాద్: కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి, తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియో పెట్టారంటూ మంత్రి ఆరోపించినట్లు సమాచారం. లిఖిత పూర్వకంగా క్షమాపణలు చెప్పాలని సీతక్క లీగల్ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## నగరంలో ఇక బోనాల సందడి

### ఆదివారం గోల్కొండ బోనాలతో షురూ

**హైదరాబాద్:** ఆషాడ మాసం వచ్చిందంటే చాలు భాగ్యనగరంలో బోనాల సందడి మొదలవుతుంది. అమ్మ బైలెల్లినాదే అంటూ అమ్మవారికి భక్తులు చీర, సారెలు, నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తుంటారు. ప్రతీ ఏడాది లాగే ఈ సారి కూడా హైదరాబాద్‌లో బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల జాతర షురూ అవుతుంది. ఈనెల 7వ తేదీ ఆదివారం నుంచి గోల్కొండ ఖిల్లా నుంచి జాతర ప్రారంభంకానుంది. ఇప్పటికే బోనాల పండుగ కోసం పెద్ద ఎత్తున సర్కార్ ఏర్పాట్లు చేసింది. గోల్కొండ నుండే రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ మొదలవుతుంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు ఒక్కరోజే సమయం ఉండడంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు? పూర్తి అయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల సమీక్షతో భారీ ఏర్పాట్లు జరిగాయి. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ మహాకాళి బోనాలను నిర్వహించడం జరుగుతుంది. ఆషాఢ మాసం చివరి రోజున తిరిగి గోల్కొండ కోటలో చివరి బోనంతో పూజలు చేసి ఉత్సవాలను ముగింపు పలుకుతారు.

## బిజెపి కొత్త అధ్యక్షుడి కోసం కసరత్తు !

**హైదరాబాద్:** బీజేపీ మూల సిద్ధాంతాలకు భిన్నంగా భారత రాజకీయాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో మోడీ ద్వయం ఎప్పటికప్పుడు అవసరమైన ఎత్తులు వేస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఆకర్శితులు అయ్యేలా చేసుకోగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టగలిగే సమర్థులను వెదుకుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ఎంపిక జరగాల్సి ఉంది. ఎపిలో ఎంపిగా పురందేశ్వరి గెలుపొంది నందున ఆమెకు ఏదైనా కీలక పదవి అప్పగించే పరిస్థితి ఉందని అంటున్నారు. అలా జరిగితే ఇరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల అసవరం ఏర్పడుతుంది. లేకుంటే తెలంగాణకు మాత్రం నియామకం తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కొత్త అధ్యక్షుల నియామకం కేవలం ఆషామాషీగా చూడడం లేదు. బండి సంజయ్ అధ్యక్షుడిగా వచ్చిన తరవాతనే బిజెపి క్షేత్రస్థాయిలో వేళ్లూనుకుంది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంలో బండి సంజయ్ పడ్డ కష్టం మరెవరూ గతంలో పడివుండరు. ఎపిలో సోము వీర్రాజు కూడా కొంత దూకుడు ప్రభావం కలసి వచ్చింది. ఈ ఇద్దరినీ మార్చాక ఇప్పుడు మళ్లీ కొత్తవారిని తీసుకోక తప్పడం లేదు. తెలంగాణలో కవితకు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా బండి సంజయ్ తెగించి పోరాడాడు. ఎన్నికల సమయంలో పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని కాకుండా గతంలో పనిచేసిన కిషన్ రెడ్డిన నియమించడంలో ఔచిత్యం ఏమీ లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చూసేలా బిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి అవగాహన జరిగిందన్న ప్రచారం సాగింది. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారనే ప్రచారం బండి సంజయ్ బాగా ముందుకు తీసుకుని వెళ్లారు. గ్రామాల్లో కూడా కమలదళం జెండాలు ఎగిరాయి. బండిని తప్పించరని భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనల తరవాత కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. ఆయన కేంద్రమంత్రి కావడంతో ఇప్పుడు మరోమారు కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే బిజెపిలో పోటీ బాగా ఉంది. డికె అరుణ, దర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రామచంద్రరావు తదితరులంతా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా చీల్చడమో, లొంగదీసుకోవడమో చేయగలిగిన శక్తి మోదీకి ఉన్నదని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎందుకంటే దేశంలో మోడీ మార్క్ రాజకీయాలు చూస్తుంటే నిజమే కావచ్చన్న అభిప్రాయం కలగక మానదు. తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు రావడం, బిఆర్ఎస్ క్రమంగా బలహీన పడడంతో ఇప్పుడు సమర్థుడైన వ్యక్తిని అధ్యక్షుడిని చేయాల్సి ఉంది. అందుకే బిజెపి ఆచాఇతూచి అడుగులు వేస్తోంది.

## టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్:** టీజీపీఎస్సీ వద్ద శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయం ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతలు , ఇతర విద్యార్థి సంఘాల నాయకులు యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ నోటిఫికెషన్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. టీజీపీఎస్సీ శాంతియుత ముట్టడికి నిరుద్యోగ జేఏసీ పిలుపునిచ్చింది. ప్రధానంగా మూడు డిమాండ్లతో ముట్టడికి పిలుపునిచ్చింది. గ్రూప్ 2,3 పోస్టులు పెంచి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేసి, అక్టోబర్‌లో 25,000 పోస్టులతో మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ 1లో 1:100ను అమలుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ముందస్తుగా పోలీసులు భారీగా మోహరించారు. విద్యార్థులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుంటున్నారు. టీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా నిరుద్యోగులు, విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, డిమాండ్ల సాధనే లక్ష్యంగా టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సోకాల్డ్ ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. తమ గోసను రిప్రజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ... నిరుద్యోగుల గొంతులను, హక్కులను అణగదొక్కే కుట్రలకు రేవంత్ సర్కారు పాల్పడుతోందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని 'అప్రజాస్వామ్యపాలన' అని ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని హరీష్ రావు విమర్శించారు.

## పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు

**హైదరాబాద్:** నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు.

ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.- హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వ ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల



విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే దృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిందన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సామాజిక బాధ్యతలో భాగంగా తోడ్పాటు అందించాలని

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.

## బ్రిటన్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

లండన్,: బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతున్నది. ఎగ్జిట్‌పోల్స్‌ను నిజం

చేస్తూ 14 ఏండ్లపాటు అధికారం చెలాయించిన కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖరారైంది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఘన విజయం దిశగా దూసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు.

ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తన మద్దతుదారులను ఉద్దేశించి సునాక్ ప్రసంగించారు. 'బ్రిటన్ ప్రజలు నిర్ణయాత్మకమైన తీర్పును ఇచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించింది. ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నా. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది. ప్రజల తీర్పును గౌరవిస్తూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నా. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు క్షమాపణలు కోరుతున్నా' అని సునాక్ తెలిపారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీ 341 సీట్లకు పైగా విజయం సాధించింది. ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ గెలుపొందారు. ఇక అధ్యక్షుడు రిషి సునాక్ (ఖీతిబరతి ఞుబీనిజీ) పార్టీ 75 స్థానాలకే పరిమితమైంది. కాగా, ముందస్తు అంచనాలు లేబర్‌పార్టీ 410 స్థానాలు గెలుస్తుందని, కన్జర్వేటివ్ పార్టీ 131 సీట్లకే పరిమితమవుతుందని తెలిపాయి. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటులో అధికారం చేపట్టడానికి 326 సీట్లు కావాల్సి ఉంటుంది. బ్రిటన్ కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. దాదాపు 4.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఈసారి 2019తో పోలిస్తే తక్కువ పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో అది 67 శాతంగా ఉన్నది. కాగా, భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు దూరపు బంధువు ఉదయ్ నాగరాజు, బ్రిటన్ ఎంపీ ఎన్నికల్లో నిలబడ్డారు. కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన



నాగరాజు, ఆయన కుటుంబ సభ్యులు కొన్నేండ్ల క్రితం బ్రిటన్‌లో స్థిరపడ్డారు. ఆయన లేబర్ పార్టీ తరపున ఉత్తర బెడ్‌ఫోర్డ్‌ర్ స్థానం నుంచి

పోటీ చేస్తున్నారు. 45 ఏండ్ల ఉదయ్ నాగరాజ్ తన గెలుపుపట్ల విశ్వాసం వ్యక్తం చేశారు.

## తిరుమలరెడ్డిపల్లి గ్రామ వాసికి వరించిన కీలక పదవి

**రామసముద్రం,జులై 05,మన సాక్షి:**



రామసముద్రం మండలం, తిరుమలరెడ్డిపల్లికి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సి. సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా నియమించింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా విధులు నిర్వహిస్తున్న వికాస్ రాజ్ ను ఎన్నికల సంఘం రిలీవ్ చేసింది. దీంతో ఆయన స్థానంలో తెలంగాణ ప్రభుత్వంలో ప్రస్తుతం జీఏడి సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ రెడ్డిని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా నియమించింది. 2002 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన ఈయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ట్రైనీ కలెక్టర్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించారు. అదేవిధంగా 2014 నుండి 2019 వరకు ప్రస్తుత హర్యాన రాష్ట్ర గవర్నర్ గా విధులు నిర్వహిస్తున్న బండారు దత్తాత్రేయ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు పర్సనల్ సెక్రటరీగా, అప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉన్న ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సెక్రటరీగా పని చేశారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ సెక్రటరీగా పని చేశారు. ఇప్పుడు ఎంతో కీలకమైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా సుదర్శన్ రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈయన తండ్రి స్వర్గీయ సి. నారాయణరెడ్డి సర్పంచ్, వైస్ ఎంపీపీ, ఎంపీపీగా పనిచేశారు. సర్పంచ్ గా పెద్దకురపల్లె పంచాయతీని, ఎంపీపీగా రామసముద్రం మండలాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు. దీంతో వీరి కుటుంబానికి రామసముద్రం మండలంలో మంచి గుర్తింపు ఉంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా నియమితులు కావడంతో సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన తిరుమలరెడ్డిపల్లిలో ఆయన బంధువులు, స్నేహితులు, ప్రజా ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## నేడు ప్రజా భవన్ లో.. రేవంత్ రెడ్డి , చంద్రబాబు భేటీ

సమావేశాలు జరిగాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. విభజన అంశాలపై చర్చిద్దామంటూ.. తెలంగాణ ముఖ్యమంత్రికి ఏపీ సీఎం లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రేవంత్.. జ్యోతిరావు ఫులే ప్రజాభవన్‌లో నిర్వహించే చర్చల్లో పాల్గొనాల్సిందిగా చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఆర్థికశాఖ కార్యదర్శులు పాల్గొనే అవకాశం ఉంది. జలవనరుల పంపిణీ, ఉద్యోగుల విభజన అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చే అవకాశాలున్నాయి.



**ఇప్పటికే కొలిక్కి వచ్చినవి..**

దిల్లీలోని ఏపీభవన్, పటోడి హౌస్, నర్సింగ్ హాస్టల్‌కు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య విభజన చేస్తూ ఈ ఏడాది మార్చి 15న కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకొంది. దీనికి ఇరురాష్ట్రాలూ అంగీకరించాయి. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా నిర్ణయించిన హైదరాబాద్‌లో సెక్రటేరియట్, అసెంబ్లీతో సహా పలు భవనాలు రెండు రాష్ట్రాలు వినియోగించుకొనేలా విభజన జరిగింది. ఇందులో సెక్రటేరియట్, బి.ఆర్.కె.ఆర్ భవన్, ఎర్రమంజిల్‌లోని నీటిపారుదల, రోడ్లు-భవనాలు, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయాలు, అరణ్యభవన్, అసెంబ్లీ, కౌన్సిల్ భవనాలు, ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించి ఖాళీగా ఉన్న మంత్రుల గృహాలను 2019లోనే ఆ ప్రభుత్వం తెలంగాణకు అప్పగించింది. ఏపీకి కేటాయించిన మిగిలిన భవనాల్లో మూడు మినహా అన్నీ అప్పగించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గతంలోనే తెలంగాణ సీఎస్‌కు లేఖ రాశారు. లేక్‌వ్యూ అతిథిగృహం, హెరిటేజ్ కార్యాలయం, సీఐడీ హెడ్ క్వార్టర్స్ మినహా మిగిలినవి అప్పగించాలని ఆయా విభాగాల శాఖాధిపతులకు ఈ ఏడాది జనవరిలో ఆదేశాలు జారీ చేశారు.

**వీటిపై చర్చే కీలకం**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని షెడ్యూలు-9లోని మొత్తం ఆస్తుల విలువలో రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరిన సంస్థల వాటా కేవలం 0.7 శాతం మాత్రమేనని, మిగిలిన సంస్థలే కీలకమని, అన్నింటినీ కలిపి జనాభా నిష్పత్తిలో పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరుతోంది.

దీనికి తెలంగాణ అంగీకరించడం లేదు. ఎక్కడున్న సంస్థలు వారివే అని.. ఇలా కాకుంటే చట్టానికి మార్పు చేయాల్సి ఉంటుందని పేర్కొంటోంది. మొదట అంగీకారం కుదిరిన సంస్థల పంపిణీపై తేల్చి.. మిగిలిన వాటిపైన మళ్లీ చర్చిస్తే సరిపోతుందని కేంద్ర హోం మంత్రిత్వశాఖ సూచించినట్లు తెలిసింది.

షెడ్యూలు-10లో 142 సంస్థలుండగా, ఇందులో ఎక్కువ భాగం శిక్షణకు సంబంధించినవి. వీటి విలువను రూ.38 వేల కోట్లుగా అంచనా వేసినట్లు సమాచారం. ఏపీ ఉన్నత విద్యా మండలి ఆస్తుల పంపిణీ అంశం సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కూడా అమలు కాలేదు. షీలా భిడే కమిటీ అన్ని సంస్థలకూ ఒకే పద్ధతిని అనుసరించలేదని తెలంగాణ పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. షెడ్యూలు-9, షెడ్యూలు-10లో పేర్కొనని సుమారు రూ.1,759 కోట్ల విలువైన మరో 12 సంస్థలు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ పేర్కొంది.

## పూరి జగన్నాథ రథయాత్ర విజయవంతం చేయాలి

**దేవరకొండ,జులై 05,మన సాక్షి :**



ఈనెల 10వ తేదీన పూరి జగన్నాథ రథయాత్ర విజయవంతం కొరకు ఈనెల7వ తారీఖు ఆదివారం సాయంత్రం 4 గంటలకు దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బైకు ర్యాలీ పూరి జగన్నాథ్ రథయాత్ర విజయవంతంగా నిర్వహించాలని జగన్నాథ రథయాత్ర కమిటీ కో చైర్మన్ చిలువేరు చంద్రమౌళి అన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ హిందూ బంధువులు, రథయాత్ర కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు,ప్రజలు అందరూ రథయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రథయాత్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్, కోశాధికారి పెండ్కర్ నాగేశ్వరరావు , సంస్కృతిక కార్యదర్శి నీల సంజీవ్ కుమార్, మహిళా కమిటీ చైర్మన్ చెరుపల్లి జయలక్ష్మి, కో చైర్మన్ గోవింద్ శైలజ, కార్యదర్శి మోర శ్రీదేవి, కోశాధికారి బెలిదే మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మహిళా ప్రయాణికులకు బహుమతులు

**దేవరకొండ,జులై 05,మన సాక్షి :**



దేవరకొండ ఆర్టీసీ ఆధ్వర్యంలో డీలక్స్ బస్సులో ప్రయాణించి "లక్కీ డ్రా" లో గెలుపొందిన ముగ్గురు మహిళా ప్రయాణికులకు శుక్రవారం స్థానిక బస్ స్టేషన్ లో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ, హైదరాబాద్, మాచర్ల రూట్లలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో మహిళా ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయిన తర్వాత బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లో టికెట్ వెనకాల పేరు, ఊరు, ఫోన్ నెంబర్ రాసి వేయాలని సూచించారని,ప్రతి నెల 15 రోజులకు ఒకసారి డ్రా తీసి మూడు రూట్లకు ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. దేవరకొండలోని విశ్వేశ్వర క్లాత్ షోరూం వారి సహకారంతో ఈ బహుమతులను అందజేసినట్లు తెలిపారు. డిపో పరిధిలోని మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర క్లాత్ షో రూం ఓనర్ నేలంటి సోమేశ్వర్ , టి.ఐ వాహిద్, బహుమతులు గెలుపొందిన జానకమ్మ, రజియా బేగం,ఆర్షియా బేగం మరియు ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు

**అర్వపల్లి,జూలై 05,మన సాక్షి:**



ఐదు సంవత్సరాలపాటు తనకు సహకరించిన మండలంలోని అధికారులకు ఎంపీటీసీలకు సర్పంచ్ లకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్లు ఎంపీపీగా పదవి విరమణ చేసిన మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ అన్నారు. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసినట్టు తెలిపారు ముఖ్యంగా రోడ్లు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మురికి కాలువలు, ప్రతి గ్రామంలో నిర్మించినట్లు తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ ల ఆశీస్సులతో మండలానికి అనేక నిధులు తెచ్చినట్టు తెలిపారు, మండలాల్లో పనిచేసిన అధికారులు అందరూ కూడా తనకు పూర్తిగా సహకరించినట్లు తెలిపారు. తనను ఎంపీటీసీగా ఎన్నుకున్న అడివేముల, కుంచమర్తి, ఉయ్యాలవాడ, కుమ్మరిగూడెం, గ్రామ ప్రజల ఆత్మీయ అభిమానం ఎప్పటికీ మర్చిపోలేనిది అని అన్నారు, మండల కార్యాలయ సిబ్బందికి, తనకు సహకరించిన జర్నలిస్టు మిత్రులకు అందరికీ కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ

**మునగాల, జులై 05,మనసాక్షి.**



మునగాల మండలం నారాయణ గూడెం గ్రామానికి చెందిన యువజన నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ ను బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులుగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అందజేశారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తానని నా మీద నమ్మకంతో నాఈ ఎన్నికకు సహకరించిన బిసి విద్యార్థి సంగం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల ప్రత్యేక అధికారిగా శ్రీధర్ రెడ్డి

**అర్వపల్లి,జూలై 05,మన సాక్షి:**



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ల పదవి కాలం ముగియడంతో మండల పరిషత్ కార్యాలయానికి ప్రభుత్వం ఇంచార్జిలను నియమించింది. అర్వపల్లి మండలానికి ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్ రెడ్డిని నియమించారు. శుక్రవారం ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు తీసుకున్నారు. మండల పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిపాలన చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్, కార్యాలయ సిబ్బంది, నరసింహ రాజు, నవీన్, రాము, సంతోష పాల్గొన్నారు.

## ఎఫ్ ఎఫ్ సి నిధుల నుండి సీసీ రోడ్డు

**చిన్న గూడూరు జులై 05 మన సాక్షి**



చిన్నగూడూరు మండలం లోని మేఘ్యు తండా గ్రామపంచాయతీ లోని చిన్న తేజ తండాలో ఎంపీపీ, ఎఫ్ ఎఫ్ సి నిధుల నుండి సిసి రోడ్డు ను బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జ్యోతి భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు వీరన్న, నరేష్, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుగొండ లో మూత పడ్డ ముగజీవుల దవాఖాన

**ఐదు సంవత్సరాల నుండి డాక్టర్ లేదు**

**డాక్టర్ ను నియమించాలని గ్రామస్తుల ఆవేదన**

**టేక్మాల్ జులై 5 మన సాక్షి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశుసంవర్ధక శాఖ నుండి 2013 నుండి నేటి వరకు సుమారు కొన్ని వేల కోట్ల పశువులను. గొర్రెలు బర్రెలు గేదెలు పాడి పశువులు మేకలు జెర్సీ ఆవులు ఇలా చెప్పుకుంటూ పోతే పలు పథకాల కింద రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామంలో పశు సంపదకు పశు పోషణ కు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కానీ మెదక్ జిల్లాలోని అత్యధిక పశు సంపద గల ఏకైక మండలం టేక్మాల్ ఈ మండలంలోని సుమారు 2నుంచి5 లక్షల వరకు పాడి పశువులు ఉంటాయి. ప్రజలు విటిపై జీవనోపాధి సాగిస్తుంటారు . మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలు. 15 గిరిజన తండాలు. ఉండగా మండలములో ప్రభుత్వ పశు వైద్యశాలలు టేక్మాల్, వేల్పుగొండ, గ్రామాలలో ప్రాథమిక ఉపకేంద్రలుగా కుసంగి, దనురా,గ్రామాల్లో, సబ్ సెంటర్లగ, ప్రభుత్వ పశు వైద్యశాల ఉండడం విశేషం. కానీ వేల్పుగొండ ప్రభుత్వ పశువైద్యశాలలో డాక్టర్లు లేక నిరుపయోగంగా ఉన్నది. పశు ఆరోగ్య ఉప కేంద్రాల లో ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య సామాగ్రి, పశువులకు మందులు సరఫరా చేయాల్సి వుంటుంది , కానీ పై స్థాయి అధికారులు మత్రం మందులను ప్రవేట్ దవాఖాన లకు అమ్ముకుంటున్నారు. అనే ప్రస్తావన వస్తుంది.అలాగే మండల పరిధిలోని వారాంతపు సంత నిర్వహిస్తారు. ఈ సంతకు వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి పశువులను అమ్మకాలకు కొనుగోలుకు ఈ వారాంతపు సంత పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. మండలంలో వేల్పుగొండ గ్రామంలో ఏ ఒక్క పశువు కైనా ఏదైనా వ్యాధి సోకిన, గలికుంట, వ్యాధులు సోకిన పశువులకు ట్రీట్మెంట్ ఇవ్వడానికి ఒక్క డాక్టర్ కూడా లేకపోవటం విశేషం, గత ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి పాడి పశువులను మేకలను ఆవులను గొర్రెలను, పంపిణీ చేస్తే, మూగ జీవులకు ఏదైనా వ్యాధి సోకినతే కనీసం చికిత్స చేయలేని వ్యవస్థ మండల పరిధిలో చవి చూస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వ పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి టేక్మాల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామాలలో ఉన్న పశువులకు తగిన వైద్యం అందించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అమావాస్య రోజున చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం జులై, 05 మన సాక్షి:**



రామసముద్రం మండలంలోని కేసిపల్లి గ్రామ పంచాయతీ గుంతఎంబాడి గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ చౌడేశ్వరి దేవి సప్తమాత్రికల ఆలయంలో జేష్ఠ అమావాస్య సందర్భంగా శుక్రవారం వైభవంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి అమ్మవారికి వేపాకు, నిమ్మకాయల అలంకారం చేశారు. ఆలయ అర్చకులు కృష్ణయ్య గారి రాఘవేంద్రరావు, లక్ష్మీనారాయణ రావు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కోలారు కు చెందిన చౌడమ్మ ఉభయదారులుగా వ్యవహరించారు.అలాగే తిరుమల రెడ్డి పల్లె గ్రామంలో వెలిసిన మారేమ్మ ఆలయంలో పూజారి కృపాకర అమ్మ వారి ఆలయంలో సుద్ది చేసి పలు రకాల పుష్పలతో అలంకరణ చేసి అభిషేకాలు నిర్వహించి అమ్మ వారి దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**మునగాల, జూలై 05, మన సాక్షి.**



మునగాల మండలకేంద్రంలో స్థానిక ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి.కమిటీ ఆధ్వర్యంలో మహాజనసోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లిఅం జయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగల ఆధ్వర్యంలో ఈనెల 7 న నిర్వహించే ఎమ్మార్ పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ జులై 7 నాటికి 30 వసంతంలోకి అడుగుపెడుతుందని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గడచిన 29 ఏళ్ల ఎమ్మార్పీఎస్ చరిత్రలో ఉద్యమాల ద్వారా సమస్త పీడిత వర్గాలకు అండగా నిలిచామని, ఎస్సీ వర్గీకరణ ఫలాలు రాబోతున్న తరుణంలో మాదిగలంతా కృష్ణమాదిగ నాయకత్వంలో పయనిస్తూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా ప్రతి గ్రామంలో మాదిగలు వెంటనే ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ఏర్పాటు చేసి,జులై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ జెండాఆవిష్కరణ కార్యక్రమాలని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మునగాల మండల మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ మాదిగ, చిత్ర విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ,మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**శాలిగౌరారం,జూలై 05,మన సాక్షి:**

ప్రస్తుతం వానా కాలం సీజన్ లో డెంగ్యూ మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శాలిగౌరారం మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. శాలిగౌరారం లోని పలువార్డుల్లో ఆమె శుక్రవారం సందర్శించారు. నీటిని నిల్వ ఉంచడంవల్ల ఈగలు, దోమలు చేరి వృద్ధిచెందుతాయని అవి మనలిని కరిచినపుడు డెంగ్యూ, మలేరియా వ్యాధులు సంక్రమిస్తాయని ప్రజలకు అవగాహనా కలిపించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటు ఇంటిని ఇల్లు పరిసరాలను గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామ పంచాయితీ సిబ్బంది ఎప్పటికి కప్పుడు మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం కప్పల పద్మావతి,మయూరి, ఆశా వర్కర్ గుణవతి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ నిజమైన లబ్ధిదారులము మేమే

**- లబ్ధిదారుల ఆధ్వర్యంలో సంకినేని ఇంటి ముట్టడి**

**సూర్యాపేట,జులై 05,మన సాక్షి:**



డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షుడు షేక్ నయూం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఇంటిని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతి నిధి సంకినేని వరుణ్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఎంపిక సక్రమంగా జరగలేదని మాట్లాడటం అన్యాయమని విమర్శించారు.804 మంది లబ్ధిదారులు ఉన్నామని వీరిలో 50 మంది వికలాంగులము ఉన్నామని, కిరాయిలు కట్టలేక నిరుపేదలుగా జీవనాన్ని కొనసాగిస్తున్నామని వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సముచితం కాదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రద్దు చేస్తామని మాట్లాడటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలమైన మాకు సహకరించకుండా ఇలా ఇబ్బంది కలిగించడం మానుకోవాలని మాకు ఎవరైతే సహకరిస్తారో వారికే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి తప్పులను,అవినీతిని ప్రశ్నిస్తా

**- సంకినేని వరుణ్ రావు**

**సూర్యాపేట,జులై 05,మన సాక్షి:**




తప్పులను, అవినీతిని ప్రశ్నించి బిఆర్ఎస్ చేసిన అవినీతిని బయట పెడతానని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సంకినేని వెంకటేశ్వరరావు నివాసంలో విలేకర్ ల సమావేశంలో సంకినేని వరుణ్ రావు మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడే పెట్టిన కేసులకు భయపడలేదు అని అన్నారు. ఇప్పుడు ఎందుకు భయపడుతాం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో జగదీశ్వర్ రెడ్డి పేద ప్రజలను మోసం చేశాడు అని 385 ఇండ్లు పూర్తి అయితే 804 డ్రా ఎలా తీశాడు అని అన్నారు.ఇప్పుడు ఎందుకు భయపడుతాం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో జగదీశ్వర్ రెడ్డి పేద ప్రజలను మోసం చేశాడు అని 385 ఇండ్లు పూర్తి అయితే 804 డ్రా ఎలా తీశాడు అని అన్నారు.ఎన్నికల ముందు లబ్ది పొందేందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రోత్సాహంతో అప్పటి కలెక్టర్ వెంకట్రావు అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డ్రా తీశారని 8 నెలలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాట్ మెంట్ ఎందుకు చేయలేదు ఇండ్లను అలాట్ మెంట్ చేయకుండా పట్టాలు ఎలా ఇచ్చారు. డ్రా తీసే సమయంలో కలెక్టర్ తో కాకుండా మున్సిపల్ కమిషనర్ తో ఎలా డ్రా తీయిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆరూరి శివ, తోనకునూరి సంతోష్ కుమార్, జిల్లా నాయకులు నూకల శైలేందర్, మ%శీ%గ్తా నాయక్, బత్తుల బాబు ,మీరు సికిందర్, కోడి లింగయ్య, మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం పాషా, యువ మోర్చా జిల్లా నాయకులు బొమ్మెర నరేష్ ,జోగం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

**- ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్**

**పెన్ పహాడ్,జులై 05,మన సాక్షి:**



నీటి వసతి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయి తిలను ఉపయోగించుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూర్యాపేట డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారి వి కన్న జగన్ అన్నారు. పెన్ పహాడ్ మండల కేంద్రంలో నీ రైతు వేదిక లో ఆయిల్ పామ్ సాగు పై నా ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్ పహాడ్ మండలం లో మార్చి నెల వరకు 224ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు డి మనోజ్, సంధ్య పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి శశి కుమార్, క్షేత్ర సహాయకులు వి లక్ష్మి నారాయణ, యానాల సుధాకర్ రెడ్డి, పలువురు రైతులు పాలుగోన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


**చింతపల్లి,జూలై 05, మన సాక్షి:**



గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోపాల మిత్ర కుటుంబానికి ఆర్థిక సాయం దేవరకొండ క్లస్టర్ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన గోపాలమిత్ర పల్లె వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో గోపాలమిత్ర సర్వీస్ తోటిగోపాలమిత్రులు ఆర్థికసాయం చేయడానికి ముందుకొచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో పశుగణాభివృద్ధి సంస్థ పరిధిలోగల 80 మంది గోపాలమిత్రులు ఒక సూపర్వైజర్ కలిసి మొత్తం నగదు 60, 000 రూపాయలు నగదును బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గోపాలమిత్రసర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లంల శేంబులింగం యాదవ్ మాట్లాడుతూ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉన్నగోపాల మిత్రులకు ఎలాంటి సంఘటనలు జరిగినా మిత్రుల తరపున పోరాడుతామని తెలిపారు. భవిష్యత్తులో గోపాలమిత్రుల సమస్యలు ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లి న్యాయంజరిగే విధంగా పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు యల్లంల శంభులింగం యాదవ్, కావటి యాదయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి,జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పెర నాగయ్య, ఉపాధ్యక్షులు జేరిపోతుల యాదగిరి,ఎర్రోళ్ల సురేష్, సహాయ కార్యదర్శులు నూక మల్లేష్ యాదవ్, గాలి లింగారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి కోరపాక వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు చిరుమర్తి వెంకన్న,నరసింహ్మా, గోపాల మిత్రులు మహేష్, సందీప్, ఉపేందర్, ప్రభాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో సరిదిద్దలేనంత నష్టం

**న్యూఢిల్లీ:** ఐదేళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనతో సరిదిద్దలేనంత నష్టం జరిగిందన్నారు. 'దక్షిణాదిలో ఏ రాష్ట్రానికీ లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులూ ఆశించలేదు. వాజ్‌పేయీ ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని వాజ్‌పేయీ కోరినా అంగీకరించలేదు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నాం. ఇప్పుడు కూడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నాం. జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ కొంత తగ్గింది. రాజధానికి పూర్వ వైభవం తేవడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకానున్నాయి. రాజధానికి అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తున్నాం. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్ సహా అన్నీ పూర్తి చేస్తాం. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యత ఇస్తాం. రాష్ట్రంలో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తాం. నైపుణ్య గణనకు త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తాం. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తాం. పీపీపీ నమూనా స్థానంలో పీ-4 విధానం తెస్తాం. దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్పకుండా హాజరవుతా. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలూ అడుగుతున్నాయి. డెవిల్‌ను నియంత్రించాం.. ఇకపై ఎవరీ ఇబ్బంది ఉండదు' అని చంద్రబాబు తెలిపారు.



# ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పెద్ద తలకాయలను పట్టండి



అమరావతి: అరుదైన ఎర్రచందనాన్ని విదేశాలకు అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంలో పెద్ద తలకాయలను పట్టుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్రచందనం డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 158 దుంగలు దొరికాయని, వాటి విలువ రూ.1.6కోట్లు ఉంటుందని అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. శేషాచలం అడవుల్లో నరికేసిన ఎర్రచందనం దుంగలను ఎక్కడెక్కడ దాచారో గుర్తించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లర్ల నెట్‌వర్క్‌ను నడిపిస్తున్న సూత్రధారులను పట్టుకోవాలని నిర్దేశిరచారు. రవాణా దశలో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతో పాటు ఎర్రచందనం కూలీలు, రవాణా దారులను తెరవెనుక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన కేసుల్లో ఎన్నింటిలో శిక్షలు పడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్‌లో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్రచందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా దృష్టి పెట్టాలన్నారు.

# పరిశ్రమల ఏర్పాటే లక్ష్యం..

## త్వరలో నూతన ఐటీ పాలసీ: మంత్రి లోకేశ్

**రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతో పాటు కొత్తగా రావడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెంచే చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.**



అమరావతి: రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతో పాటు కొత్తగా రావడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెంచే చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఆ శాఖ అధికారులతో సమావేశమైన లోకేశ్ కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను ఆకర్షించడానికి మెరుగైన విధానాలతో నూతన ఐటీ పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో ఉన్న పోర్టల్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పరిశ్రమదారులకు ఏ మేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## భక్తిరత్న పొందిన రామకోటి రామరాజుకు

# ఘన సన్మానం



**గజ్వేల్,జూలై05,మనసాక్షి**

భద్రాచలం దేవస్థానం అపర రామదాసుగా కీర్తించిన రామకోటి రామరాజకు ఆధ్యాత్మిక సేవా రంగంలో భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి శుక్రవారం నాడు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపర రామదాసుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన రామకోటి రామరాజు తన జీవితాన్ని రామునికే అంకితమిచ్చిన మహా భక్తుడన్నాడు. రామ నామాన్ని గత 25సంవత్సరాల నుండి లక్షల మంది భక్తులతో రామకోటి వ్రాయించడం రామకోటి రామరాజుకే చెందిందన్నాడు. తెలంగాణ రాష్ట్రం నుండి రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం దక్కడం మనకే కాదు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. మరెన్నో అంతర్జాతీయ పురస్కారాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రహీమ్,బొగ్గుల చందు,దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి,పంబాల అర్చన శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరం పై పోలీసుల దాడులు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జులై5,(మన సాక్షి)**



గుడుంబా రహిత జిల్లాగా జగిత్యాల ను చూడాలనే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు,ఎక్సైజ్ శాఖ వారితో సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క దాడిలో 6 లీటర్ల గుడుంబాను90 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాని ధ్వంసం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన, అమ్మిన వెంటనే పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క తనిఖీల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్, ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు

# కృష్ణా,గోదావరి జలాలపై అధ్యయనం చేయాలి

**వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా చూడాలి**

**అప్పుడూ ఇరు తెలుగు రాష్ట్రాలకు ప్రయజనం**

**విజయవాడ:** ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న అతిపెద్ద సమస్యల జల వివాదం. జలాల పంపిణీపై స్పష్టత లేకుండా పోయింది. కేంద్రం కూడా నాన్చివేత ధోరణి అవలంబించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యులన్ కూడా ఎటూ తేల్చలేదు. దీంతో రాయలసమీ, దక్షిణ తెలంగాణ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కృష్ణా జలాల అంశంలో దక్షిణ తెలంగాణ, రాయలసీమ వాసుల పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు బాగా పడి కృష్ణమ్మ పొంగుతున్నా వాటిని ఉపయోగించుకనే పరిస్థితి లేకుండా పోయింది. వృధా నీటిని సముద్రంలోకి పంపడం ద్వారా నోరెళ్లబెడుతున్నాము. జల జగడాలకు సంబంధించి ఇరువురు సిఎంలు ముందుగా ఈ అంశం పరిగణనలోకి తీసుకోవాలి. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోనూ, రాయలసీమలోనూ పెండింగ్ ప్రాజెక్టులు గాని కొత్త ప్రాజెక్టులు గాని పట్టాలెక్కాలంటే ట్రిబ్యునల్ తీర్పులతో ఇప్పట్లో సాధ్యం కాదు, ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో రాజీపడి వ్యవహరిస్తేనే అది సాధ్యమవుతుంది. వాస్తవంలో నీటి లభ్యత ఎంత అనేది ముందుగా అంచనాకు రావాలి. నీటి లభ్యత ఎక్కువగా ఉన్నపుడు లేక తక్కువగా ఉన్నపుడు ఆ మేరకు ఇరు రాష్ట్రఉల వాడుకోవాలన్న ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. అప్పుడే గొంతెండిపోతున్న దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజలతో పాటు నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమకు నీటి సమస్య తీరగలదు. పాలమూరులో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపుల్లో బ్రేక్ పడింది. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలిసినపుడు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కోరారు. నీటి కేటాయింపులు జరిగితే తప్ప ఆ ప్రాజెక్టు ముందుకు సాగదు. ఆంధ్రప్రదేశ్ సహకరిస్తే గాని ఇది సాధ్యం కాదు. మరోవైపు ఆంధప్రదేశ్‌కు చెందిన కెసి కెనాల్‌కు నీటి కేటాయింపులు ఉన్నాయి. 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు గల ఈ పథకానికి కేవలం 1.25 టియంసిలు నీటి సామర్థ్యం గల సుంకేసుల బ్యారేజీ ఒక్కటే దిక్కు. 20 టియంసిల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలంటే తెలంగాణ భూభాగం లో ముంపు వస్తుంది. తెలంగాణ అనుమతి ఇస్తేనే ముందుకు సాగుతుంది. రెండు రాష్ట్రాలకు ఉపకరించే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగాలన్నా తెలంగాణ ఆమోదం తప్పనిసరి. ఇలా పరస్పరం పీటముడి వేసుకున్న సమస్యలు ఇందులో ఉన్నాయి. శ్రీశైలం జలాశయానికి 2040 టియంసిల జలాలు వస్తే, 1330 టియంసిల నీళ్లు సముద్రం పాలయ్యాయి. రెండు రాష్ట్రాలు సఖ్యతగా ఉండివుంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు నికర జలాలు 811 టియంసిలు పోగా, క్యారీ ఓవర్ కింద అనుమతించిన 150 టియంసిలు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిల్వ చేసుకొని ఉండవచ్చు. అదే జరిగివుంటే 2024 వేసవిలో హైదరాబాద్ జంటనగరాల తాగునీటి కోసం సాగర్ నుండి ఎత్తిపోతలు తప్పేవి. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఈ సంక్షోభం కొనసాగకుండా తెరదించవలసిన కర్తవ్యం ముఖ్యమంత్రులుగా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మీద ఉంది. రాజకీయ ప్రయోజనాలు విస్మరించి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరితేనే ప్రయోజనం ఉంటుంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుతో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదన ఉంది. అయితే ఈ అన్యాయం బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి వాటాలు పంచినపుడు జరిగిందనే అంశం విస్మరించ కూడదు. రాయలసీమ వాసులు తమకూ అన్యాయం జరిగిందనే భావనతో ఉన్నారు. బచావత్ ట్రిబ్యునల్ కూడా 1969కి నిర్మింపబడిన లేక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణా జలాలను బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేసింది. తదుపరి 2004లో వచ్చిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ పంపిణీ చేసి, వినియోగంలో ఉన్న నీటి కేటాయింపుల జోలికి వెళ్లలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎలాంటి తీర్పు ఇస్తుందో తెలియదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ మరొక 448 టియంసిల నికర మిగులు జలాలు బేసిన్ మొత్తం మీద ఉంటాయని అంచనా వేసింది. సుప్రీంకోర్టు స్టేతో ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలుకు రావచ్చు. అదే జరిగితే కృష్ణలో మరొక 285 టియంసిల నీళ్లను ఎగువ రాష్ట్రాలు తన్నుకుపోతాయి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఏకంగా 170 టియంసిలు కేటాయించింది. పైగా ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెంచుకొనే వెసులుబాటు కల్పించింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నికరంగా దక్కేది కేవలం 38 టియంసిలు మాత్రమే. కాగా విద్యుదుత్పత్తి పేర మహారాష్ట్ర పశ్చిమ కనుమల నుండి ఎంత నీరు సముద్రం పాలు చేస్తోందో గణాంకాలు లేవు. ఈ కారణంగా ముందుగా గోదావరి, కృష్ణా జలాలలను అవసరం మేరకు ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచన చేయాలి.

## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ:** దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నిరమలా సీతరామన్ తదితరులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించారు. మరో కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠావలెతోనూ ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఫిక్కీ ఛైర్మన్, ప్రతినిధులను కలుసుకున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలు జరపనున్నారు. సాయంత్రం చంద్రబాబు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు. అంతకు ముందు చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. గత ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తగిన చేయూత ఇవ్వాలన్నారు.

## తెలంగాణ సిఇవోగా సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఈసీ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం జీఏడీ సర్వీసెస్‌లో సుదర్శన్ రెడ్డి విధులు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.

## హాథ్రస్ ఘటనకు నిర్వాహకులదే తప్పు

**లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన 121 మందిని బలిగొంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం తన విచారణను వేగవంతం చేసింది. ఇప్పటివరకు 90 మంది వాంగ్మూలాలను నమోదు చేసినట్లు సిట్‌కు నేతృత్వం వహిస్తున్న ఏడీజీ అనుపమ్ కురుక్షేత్ర తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులదే తప్పిదమని ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు సూచిస్తున్నాయని పీటీఐ వార్తాసంస్థకు వెల్లడించారు. తొక్కిసలాట ఘటనపై రూపొందించిన ప్రాథమిక నివేదికను సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఇప్పటికే సమర్పించాం. హాథ్రస్ డీఎం ఆశీష్ కుమార్, ఎస్పీ నిపుణ్ అగర్వాల్, ఇతర అధికారుల స్టేట్‌మెంట్‌లను ఇందులో పొందుపర్చాం. కేసులో పూర్తిస్థాయి దర్యాప్తును ముమ్మరం చేశాం. ఇప్పటి వరకు సేకరించిన సాక్ష్యాధారాలు.. నిర్వాహకుల అపరాధాన్ని సూచిస్తున్నాయని ఏడీజీ తెలిపారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. భోలే బాబా ఆచూకీ లభించాల్సి ఉంది. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చలేదని అలీగఢ్ ఐజీ శాలభ్ మాథుర్ గురువారం తెలిపారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం.. హాథ్రస్ జిల్లా సికంద్రరావ్ ప్రాంతం ఫుల్‌రయీ, ముగల్‌గఢీ గ్రామాల మధ్యలోని రహదారిని అనుకొని ఉన్న ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది భక్తులు హాజరవుతారని నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకున్నారు. అయితే 2.5 లక్షలకు పైగా ప్రజలు వచ్చినట్లు తేలింది. జనం కిక్కిరిసి ఊపిరాడని కారణంగానే మరణాలు సంభవించాయని శవపరీక్షల్లో తేలిందని ఎటాలోని జిల్లా ఆసుపత్రి వైద్యులు ఇప్పటికే వెల్లడించారు.

## నిరుద్యోగుల ఆందోళనలో పాల్గొన్న బర్రెలక్క

హైదరాబాద్: హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్ సీ కార్యాలయం దగ్గర నిరుద్యోగుల ఆందోళనలో బర్రెలక్క కూడా పాల్గొని నిరసన తెలిపింది. నిరుద్యోగుల ఆందోళనలో వారితో పాటు గొంతు కలిపింది. గ్రూప్ 2,3 పోస్టులను పెంచాలని, డిసెంబరులో పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి నిరుద్యోగులు పిలుపునిచ్చారు. డీఎస్సీని అక్టోబర్‌కు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్ సీ దగ్గర నిరుద్యోగులకు మద్దతుగా ఆందోళనకు దిగిన బర్రెలక్క(శిరీష)ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను పీఎస్ కు తరలించారు. పోలీసులు వాహనంలో తీసుకెళ్తుంటే.. సీఎం రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నిరుద్యోగుల తరపున పోరాడుతుంటే తనను అరెస్ట్ చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పశువుల కాపరి అయిన(బీకామ్ గ్రాడ్యుయేట్) బర్రెలక్క ఫేమస్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు, ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయ్యారు.

## నిరుద్యోగుల అరెస్ట్ అన్యాయం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్:** తమ సమస్యల పరిష్కారం కోసం టీజీపీఎస్సీ వద్ద నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం అమానుషమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమ్జన్సీ నడుస్తున్నదని విమర్శించారు. ప్రగతి భవన్ కంచెలు బద్దలుకొట్టామని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు హైదరాబాద్ నగరమంతా కంచెలు పాతుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగులు శాంతియుతంగా నిరసన తెలుపుతాం అని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం అభద్రతా భావానికి లోనవుతున్నదని చెప్పారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి వాడుకున్నారని విమర్శించారు. అధికారం చేతికి చిక్కాక ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించిన పోస్టులకు అదనంగా ఒక్క పోస్టూ పెంచలేదన్నారు. గతంలో ఇదే నోటిఫికేషన్‌ను కుట్రపూరితంగా అడ్డుకున్నారని ఆరోపించారు.

## 'జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ

**విజయవాడ:** భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞాన్‌పీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది. 'జ్ఞానపీఠ అవార్డు' గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు.

# షీటీమ్స్‌తో మహిళలకు, విద్యార్థినిలకు భరోసా

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



**నారాయణపేట టౌన్, జూలై 5 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షి టీమ్ పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్ తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు.
షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు క్యూఆర్ కోడ్ కు స్కాన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వక ంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712670398 లకు ఫోన చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి పదవి విరమణ

**మిర్యాలగూడ, జూలై 05, మన సాక్షి:**



గత ఐదేళ్లుగా రావులపెంట గ్రామ ప్రజలకు సేవలు అందించిన ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్ రెడ్డి పదవి విరమణ పొందారు. శుక్రవారం మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే అదృష్టం ఎందరిలో కొందరికి లభిస్తుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే దిక్సూచిగా మారాయన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ తరి సైదులు, మాజీ వార్డ్ మెంబర్ బరిగల బిక్షం, చీమల వెంకన్న, వంగాల సంజీవ చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరికొప్పుల వెంకటేశ్వర్లు, ఉత్తర్ల శీను, పసుల రమేష్, కత్తుల సైదులు,పొడిశేటి సైదులు, నాగయ్య, పజ్జూరి వికాస్, క్రాంతి,గౌతంరెడ్డి, శివ రెడ్డి, బండపల్లి రమేష్,మట్టయ్య,మహేష్,శంకర్, సందీప్,పండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**నేలకొండపల్లి, జులై 5 మన సాక్షి:**




వానాకాలం సీజన్ లో వచ్చే దోమలు పుట్టకుండా....కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రం లోని రైతు వేదిక లో సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యల పై అవగాహన సదస్సును నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ను భాగస్వామ్యులు చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. గ్రామాలలో బెల్లపు వలన గ్లాసులు, సీసాలు రహదారుల వెంట పడవేయటం వలన దోమలు ఉదృత్తి చెందుతున్నాయని అన్నారు. గ్రామాలలో ఎక్సైజ్ అధికారులతో హెచ్చరించేలా చూడాలని కోరారు. ఈ సమావేశం కు ఎక్సైజ్ శాఖఅధికారులను అహ్వానించాల్సి ఉందని అభిప్రాయం ను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు... ప్రజల ఆరోగ్యం కోరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రతీ పంచాయతీలో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ను నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు మాట్లాడారు.... వరదల సమయంలో కాజ్వేల వద్ద, ఏటి ప్రాంతాల గ్రామాలలో ప్రజలను అప్రమతం చేయాలని సూచించారు.వంతెనల మీదు గా నీరు పారే గ్రామాల ప్రజల రాకపోకలను నిలిపివేయాలని సూచించారు. మిషన్ భగీరధ డీఈఈ ఓం ప్రకాష్ మాట్లాడారు...తాగునీరు కలుషితం కాకండా, లీక్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శివ, పీఆర్ ఏఈ ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏవో అరుణకుమారి, ఐకేపీ ఏపీయం ఆశోక్రాణి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామదీపికలు, ఉపాధి హమీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ రెడ్డి భౌతికఖాయానికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి .

**కొడంగల్ జూలై 05 మన సాక్షి .**

కోడంగల్ నియోజకవర్గం, నారాయణపేట జిల్లా, కోస్గి మండల పరిధిలో గల పోతిరెడ్డిపల్లి కిహైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్టునుండి ప్రత్యేక హెలికాప్టర్లోకోస్గికి బయలుదేరి వచ్చి నివాళులర్పించారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.కోస్గి మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,కొడంగల్ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన ఇంజనీరింగ్ ఏఈ

## కాంట్రాక్టర్ నుండి రూ.15 వేలు డిమాండ్

**రాజేంద్రనగర్ జూలై 5, మనసాక్షి:**



రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఇంజనీరింగ్ ఏఈ లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసిబి డిఎస్పీ మజీద్ అలీ ఖాన్ వివరాలను వెల్లడించారు... సంతోష్ నగర్కు చెందిన కాంట్రాక్టర్ మూజాఫరుద్దీన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 11వ వార్డు ఆదర్శనగర్ లో 6.5 లక్షలతో చేపట్టారు. ఈ క్రమంలో సిసి రోడ్డు పనుల నిధులు మంజూరు చేయాలని ఏఈ బలవంత్ రెడ్డిని కొరగా అతను 24వే రూపాయల లంచం డిమాండ్ చేశాడని చివరకు 15వేల రూపాయలకు బేరసారాలు కూదరడంతో కాంట్రాక్టర్ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏఈ చాంబర్లో 15వేల రూపాయలను ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడులు జరిపి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బలవంత్ రెడ్డిని అదుపులోకి తీసుకొని వారి ఇంట్లో కూడా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు వెల్లడించారు.

# మర్కుక్ మండల కేంద్రంలో వన మహోత్సవం ప్రారంభం



**గజ్వేల్,మర్కుక్,జూలై05,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రానికి నియమించబడిన స్పెషల్ ఆఫీసర్ల సమక్షంలో మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మర్కుక్ గ్రామంలో మొక్కలు నాటారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అచ్చంగారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతయుతంగా చెట్లను పెంచి దేశ ప్రగతిని పెంచడంలో భాగస్వాములై భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని అన్నారు.గ్రామాలలో చెట్లు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనో, అభివృద్ధి పేరుతో వందల సంవత్సరాల వయసులో ఉన్న చెట్లను నరకడం సరికాదని అన్నారు.అవసరం ఉన్నచోట గ్రామపంచాయతీ సిబ్బంది అనుమతి తీసుకుని తొలగించుకోవాలని అన్నారు.గ్రామంలో ఇష్టం వచ్చినట్లు వృక్షాలను తొలగిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, సెక్రెటరీ,సిఏలు,మహిళా సంఘాల మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆషాడ అమావాస్య మట్టి ఎద్దుల పండుగ.

**నారాయణపేట టౌన్, జూలై 05 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని శ్రీ హంసవాహిని స్కూల్ లో శుక్రవారం అశాడ (మంట్టెద్దుల) అమావాస్య ను పురస్కరించుకుని చిన్నారులు మట్టితో ఎద్దులు, ఇతర వ్యవసాయ పనిముట్లు తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పిల్లలో దాగివున్న కళను వెలికి తీయడం తో పాటు, వారికి పండుగ విశిష్టత తెలుస్తుందన్నారు. గ్రామీణ వాతావరణం తెలిసి వస్తుందన్నారు. అనంతరం మట్టి ఎద్దులకు పూజలు చేసి, చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. చక్కటి ప్రతిమలు చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్, టీచర్స్ సుజాత, సౌజన్య, శిరీష, రేవతి, ఉదయ్ పాల్గొన్నారు.

# ఎంపీటీసీ కి సన్మానం

**కొడంగల్ జులై 05 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలోగల దేవర్ పసల్వాద్ ఎంపీటీసీ రాంలీ బాయి మోతిలాల్ నాయక్ ఐదు సంవత్సరాలు పదవిని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంలో నంద్యానాయక్ తాండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంజులల్ నాయక్, జర్నలిస్టు రమేష్ ,తాండ పెద్దలు సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రతెక్య అధికారి ఎం పి ఓ రవీందర్ కి సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోహన్ నాయక్ ,పంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్ , వ్యవసాయ ఏ ఈ ఓ అధికారి నిఖిల్ ,లైన్మెన్ ఆంజనేయులు అంగన్వాడీ టీచర్స్ సత్యమ్మ , లక్ష్మి, ఆశ వర్కర్ , ఆయా,అనిల్ , బాలు నాయక్, రమేష్ , మోని ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి


**సికింద్రాబాద్ జులై 5 మనసాక్షి**



పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ జలమండలి జీఎం వినోద్ కుమార్ ను శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. డివిజన్ లో జరుగుతున్న పనుల్లో వేగం పెంచడంతో పాటు టెండర్ పక్రియ పూర్తయిన పనులను త్వరగా ప్రారంభించాలని జీఎంని కోరడం జరిగింది. ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ, శేషాపహాడ్ దగ్గర సివరేజ్ పైపులైన్ పనులు, అడ్డగుట్ట సీ, డీ సెక్షన్ లో మంచినీటి పైపులైన్ పనులను త్వరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. వీటితో పాటు పలు ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా అవుతుందని, దానిపై దృష్టిసారించాలని, పాడైపోయి నిరుపయోగంగా ఉన్న బోర్లకు సాధ్యమైనంత త్వరగా మరమ్మత్తులను చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొనడం జరిగింది. జిఎంని కలిసిన వారిలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ ఉన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా అమావాస్య ప్రత్యేక పూజలు.

**నారాయణపేట టౌన్, జూలై 05 మనసాక్షి :-**



జిల్లా కేంద్రంలోని యాద్గీర్ రోడ్ లోగలఅయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు గుండు మళ్ళ శ్రీదేవి సురేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.
అంతకుముందు స్వామివారికి శరణ ఘోషలతో పంచామృతభిషేకం, పుష్పాలంకరణ, ప్రత్యేకపూజలు నైవేద్యం మహమంగళ హారతి సర్వ దర్శనం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఆమవాష్య సందర్భంగా భక్తులకు అన్నదానం చేయద లచిన వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు ఇకార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ గౌడ్, సుధాకర్ గౌడ్, నాగేష్, రాంరెడ్డి, సైదప్ప ,బట్టి బాల్ రాజ్ భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# పరిశ్రమ ముందు కార్మికుల ధర్నా...




**హత్నూర, జూలై 05,మన సాక్షి:**

హత్నూర మండల పరిధిలోని చందాపూర్ గ్రామ శివారులో ఎస్ బి ఆర్గానిక్స్ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని శుక్రవారం పరిశ్రమ ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులు ,అవుట్ సోర్స్ ఉద్యోగులకు పరిశ్రమ యజమాన్యం మూడు నెలల తర్వాత పర్మినెంట్ కల్పిస్తామని మాట తప్పిందన్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత తో పాటు అన్ని విధాల సహాయ సహకారాలు కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు.కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామన్న పరిశ్రమ యజమాన్యం కాంట్రాక్ట్ , అవుట్ సోర్స్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని పరిశ్రమ యాజమాన్యం హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమింప చేశారు.

# జాతీయ రహదారి పనుల వద్ద గ్రామస్తులు ఆందోళన

**నేలకొండపల్లి, జూలై 5 మన సాక్షి :**



కోదాడ-కురవి జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద గ్రామస్తులు శుక్రవారం ఆందోళన చేపట్టారు.
నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి లో జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా రామచంద్రాపురం కు వెళ్లే రహదారి లో సైడ్ డ్రైయిన్ నిర్మాణం చేపట్టకుండా జాప్యం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రహదారి నిర్మాణ పనుల వద్ద ఆందోళన కు దిగారు. పనులు అడ్డగించారు. గతంలో ఉన్న డ్రైయినేజీ ని తొలిగించిన అనంతరం, తిరిగి డ్రైయినేజీ ని చేపట్టకపోవటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత డ్రైయినేజీ ని వెంటనే నిర్మించే వరకు పనులు చేయనీయమని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న సంబంధిత కంపెనీ నిర్వహకులు ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళన కారులతో చర్చించారు. త్వరలోనే డ్రైయినేజీ పనులు ప్రారంభిసామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

# మంథని డివిజనల్ పంచాయతీ అధికారిని సరెండర్ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ధర్మారం జూలై-5: మన సాక్షి ( ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ ను కమీషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ సేవలు సంతృప్తికరంగా లేవని భావించిన కలెక్టర్ ఆయనను సరెండర్ చేసి పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వి. వేణు గోపాల్ కు మంథని డివిజనల్ పంచాయతీ అధికారి పోస్టుకు ఇన్చార్జిగా నియమించారు.

# రమణ కుటుంబానికి బాసటగా నిలిచిన జర్నలిస్టులు

- యూనియన్లకు అతీతంగా స్వతహాగా 66,500 అందజేత



**సూర్యాపేట,జులై 05,మన సాక్షి:**

నిరుపేద అయిన సీనియర్ జర్నలిస్టు రమణ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో తోటి జర్నలిస్టులు ఆయన దశ దినకర్మ ఖర్చుల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం సహచర జర్నలిస్టులు రమణ స్వస్థలం సూర్యాపేట మండలం కేటి అన్నారం గ్రామానికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను మరోసారి పరామర్శించి స్వతహాగా సమకూర్చిన రూ.66,500 లతో వారికి ఆర్థిక భరోసాను అందించారు. ఈ సంధర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లాలో ఏ కారణం చేతనైనా అకాల మరణం పొందిన ప్రతి జర్నలిస్టును తమకు తోచిన విధంగా సహకారాలు అందజేస్తున్నామని, మున్ముందు కూడా ఎవరికీ ఏటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా, అకాల మరణం పొందినా తామంతా తోడ్పాటుగా ఉంటామని భరోసా ఇచ్చారు. తోటి జర్నలిస్టుగా రమణ కుటుంబ సభ్యులకు జర్నలిస్టులతో పాటు వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, వైద్యులు,ప్రజా సంఘాల నాయకులు,ఇతరులతో కలిపి 50 మంది సహకారంతో రూ.66,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వజ్జె వీరయ్య యాదవ్,ఐతగాని రాంబాబు గౌడ్,రాపర్తి మహేష్ గౌడ్,ఊటుకూరి రవీందర్,వల్దాస్ ప్రవీణ్,మదూరి బ్రహ్మాచారి, రామకృష్ణ,వీరన్న నాయక్, మామిడి శ్రావణ్,వెంకట్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 11న సామాజిక తనిఖీ

**చివ్వెంల,జూలై 05,మన సాక్షి:**

చివ్వెంల మండల 14వ సామాజిక తనిఖీని ఈనెల 11న చివ్వెంల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చక్రాల సంతోష్ కుమార్ శుక్రవారం నాడోక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల ఆరవ తేదీ నుండి 11వ తేదీ వరకు మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 6 న అక్కడ దేవి గూడెం, జూలై 7న తిమ్మాపురం, తిరుమలగిరి, గుంజలూరు,రాజు తండా, బండమీది చందుపట్ల, మూన్యా నాయక్ తండా, లక్ష్మీ నాయక్ తండ, వాల్యాతండా, పిల్లల జగ్గు తండా, ఐలాపురం, ఎంజి నగర్ తండా, సేవాలాల్ తండా, భీమ్లా తండా జూలై 8న వల్లభాపురం, ప్యాచ్య నాయక్ తండ, ఈనెల 10న పాండ్యా నాయక్ తండ, గుంపుల, తుల్జారావుపేట, చివ్వెంల, మోదినిపురం, సూర్యా తండా, పులి తండా, జగనా తండా జయరాం గుడి తండా, గాయం వారి గూడెం, రోళ్ల బండ తండా, వట్టి ఖమ్మం పహాడ్, మొగ్గయిగూడెం, జులై 11న ఉండ్రుగొండ, బాధ్యతండలలో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మీ సేవలు అనిర్వచనీయం, స్ఫూర్తిదాయకం

**తెలంగాణ రాష్టానికి శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీ**

**ఆత్మీయ సమ్మేళనంలో నల్లమోతు సిద్ధార్థ**

**మిర్యాలగూడ టౌన్,జూలై 05, మన సాక్షి:**



బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పేర్కొన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, కో - ఆప్షన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు సిద్దార్థ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలో పనిచేసిన ప్రజాప్రతినిధుల సేవలు అనిర్వచనీయం, స్ఫూర్తిదాయకమని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ ఎంపీటీసీలను, మాజీ జడ్పీటీసీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన వారు:మాజీ ఎంపీపీ నూకల సరళ, మాజీ జడ్పీ కో-ఆప్షన్ ఎండీ మోసిన్ అలీ, మాజీ జడ్పీటీసీ అంగోతు లలితా హాతీరాం, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జడ్పీటీసీ కుర్రా సేవ్యా నాయక్, మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, మాజీ వైస్ ఎంపీపీలు అమరావతి సైదులు, కటికం సైదులు రెడ్డి, ఎంపీటీసీలు, మండల పరిషత్ కో-ఆప్షన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాంబే ఐఐటీలో ఆలిండియా ర్యాంక్ సాధించిన విద్యార్థి

**మిర్యాలగూడ టౌన్,జూలై 05, మన సాక్షి:**



ప్రతిష్టాత్మక బాంబే ఐఐటీ లో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన కుంచం శివకుమార్ ఓబీసీ క్యాటగిరీ లో 24వ ర్యాంక్ (ఆలిండియా స్థాయిలో 211వ ర్యాంక్) సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కుంచం శివకుమార్ ఎంతో కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుంచం శివకుమార్ ను శాలువాతో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, యువనేత సిద్దార్థ సన్మానించారు. కుంచం శివకుమార్ భవిష్యత్ లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. లక్ష్య సాధనలో భాగంగా తమ నుంచి ఎలాంటి సాయం అవసరమున్నా సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాస రెడ్డి, ధర్మ పాల్ రెడ్డి, మన్నెం సైది రెడ్డి, షోయబ్, జన్నపాల కిరణ్, నల్లగంతుల నాగభూషణం, కుంచం రాజ్ కుమార్, రమావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ టౌన్,జూలై 05, మన సాక్షి:**



మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు దోమలపల్లి ఎల్లయ్య గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు .ఎల్లయ్యకు ప్రస్తుతం కుల వృత్తి చేయలేని స్థితిలో ఉన్నందున విషయం తెలుసుకున్న నాయి యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వారి నివాసం అభంగాపురంకు వెళ్లి 50 కేజీల బియ్యం,వారానికి సరిపడా కూరగాయలను, నిత్య అవసరకులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం నాయి యువసేన ఫౌండేషన్ వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదని, కలిసి ఉంటేనే కలదు సుఖం అని వారు అన్నారు.ఆపదలో ఉన్న వారిని తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో మా నాయి యువసేన ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, సత్య, ఉపేందర్, నగేష్, వెంకట్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు....

**జోగిపేట ఆసుపత్రికి రూ.2 కోట్లు మంజూరు...**

**జోగిపేట ఆసుపత్రిలో అందనున్న మెరుగైన వైద్యసేవలు**

**త్వరలో మంత్రి దామోదర్ చేతుల మీదుగా నర్సింగ్ కళశాలకు శంఖుస్థాపన...**

**డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి**

**అందోలు, జూలై 05,మనసాక్షి:**



ఆసుపత్రి కి వచ్చేవారికి వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చెర్యలు తప్పవని డిసిహెచ్ ఎస్ డాక్టర్ సంగారెడ్డి సూచించారు. శుక్రవారం జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరిన్ని మౌలిక వసతుల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రూ.2 కోట్లను మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో ఆస్పత్రి ప్రాంగణంలో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజ్, కాంపౌండ్ వాల్, నూతనంగా మార్చురీ రూమ్, ఆస్పత్రి భవనానికి పెయింటింగ్ వంటి పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇవే కాకుండా ఆందోల్ గురుకుల పాఠశాల సమీపంలో 150 పడకల ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం ఏడెకరాల స్థలానికి కేటాయించిందన్నారు. ఈ ఆస్పత్రిలో మాత శిశు సంరక్షణ కేంద్రం ఉంటుందన్నారు. మరో పది రోజులు లోపు ఈ పనులకు మంత్రి దామోదర్ చేత శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత ఉన్నది వాస్తవమేనని, ప్రస్తుతం బదిలీల ప్రక్రియ కొనసాగుతుందని, ఇది పూర్తి అయితే గాని ఏ మేరకు డాక్టర్లు అవసరం అన్నది తెలుస్తుందని, బదిలీల ప్రక్రియ పూర్తికాగానే నూతనంగా డాక్టర్ల నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జోగిపేట ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఆర్థోపెడిక్, ఫిజీషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్లు ఉన్నారని, సుమారుగా నెలకు 60 నుంచి 70 వరకు ప్రసూతి ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు వచ్చే ప్రతి ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామన్నారు. జోగిపేట ఆస్పత్రికి ప్రతిరోజు వందల సంఖ్యలో వైద్యం కోసం వస్తుంటారని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు.

వైద్య సేవలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన, వైద్య శాఖ మంత్రి కి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించిన ఎవరిని పేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

# బ్లాస్టింగ్లకు పాల్పడితే చట్టమైన కఠిన చర్యలు

**ఊర్కొండ, జూలై 05మన సాక్షి**



నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో ఉన్న గుట్ట పైన వాటర్ మిషన్ భగీరథ ట్యాంకులు.ఆంజనేయ స్వామి కోనేరు. అన్ని ప్రాంతాలను దాదాపు నాలుగు కిలోమీటర్ల కాలినడకతో ఎమ్మార్వో.చేన్న క్రిష్టప్ప.ఎస్సై వీరబాబు. రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది.పరిశీలించి అక్కడ సమీప ప్రాంతంలో ఉన్న వడ్డెరలను పిలిచి వాళ్లతో మాట్లాడటం జరిగింది ఎలాంటి పర్మిషన్ లేకుండా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కోనేరు చుట్టుపక్కల రాళ్లు కొట్టకూడదని. అలా రాళ్లు కొట్టిన వారిపై చట్టమైన పరమైన చర్యలు ఉంటాయని. గుట్టల పైన ఎలాంటి బ్లాస్టింగ్ జరిపిన చట్టపరమైన క్రిమినల్ కేసు పెట్టి జైల్లో వెళ్ళవలసి ఉంటుంది. ఎలాంటి బ్లాస్టింగ్లకు పాల్పడకుండా. చేతులతోనే పని చేసుకోవాలని. జెసిబి లు. క్రేన్లు.ట్రక్కుల సాయంతో పనులు చేస్తే ఆ యొక్క వాహనాలు సీజ్ కేసు పెట్టడం జరుగుతూనని స్థానిక ఎస్సై వీరబాబు తెలిపారు. స్థానిక ఎమ్మార్వో మాట్లాడుతూ మిషన్ భగీరథ.కోనేరు.చుట్టుపక్కల రాళ్లు కొట్టిన వారిపై కఠినమైన చర్య ఉంటాయి. మిషన్ భగీరథ. కోనేరు దూరంలో ఉన్నా కూడా చుట్టూ పక్కల్లో రాళ్లు కొట్టేవారు మైనింగ్ శాఖ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎలాంటి పర్మిషన్ లేదు కాబట్టి పనిచేయకూడదని స్థానిక ఎమ్మార్వో చెన్న కిష్టప్ప.వడ్డెర పని చేసే వారికి మీడియా ద్వారా తెలిపారు. లేనియెడల వాళ్ల పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ముందు జాగ్రత్తగా తెలుపుతున్నాము.వాటర్ ట్యాంక్ గాని.వాటర్ పైపులకు కానీ. కోనేరుకు.ఎలాంటి డామేజ్ జరిగిన పూర్తి బాధ్యత చుట్టుపక్కల కొట్టే వారిది.వాళ్ల పైన కఠినమైన చర్యలు ఉంటాయి. ఇది దృష్టిలో పెట్టుకొని ఎలాంటి బ్లాస్టింగ్లకు పాల్పడకూడదని . ఎమ్మార్వో. ఎస్సై మీడియా ద్వారా తెలిపారు.



# మండల ప్రత్యేక అధికారిగా రాధా కిషన్

**కొల్చారం, జులై 05,మన సాక్షి**

గ్రామాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని కుల్చారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం ప్రత్యేక అధికారిగా శుక్రవారం ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో గ్రామాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్న డిఈఓ ను కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నర్సింలు.ఎంఈఓ నీలకంఠం. కాశీనాథ్.రాకేష్ గౌడ్.విట్టల్. తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి ఐదేళ్ల సహకారం మరువలేనిది

**నాగిరెడ్డిపేట్, జులై, 04,మనసాక్షి :-**



జడ్పిటిసి పదవి కాలం ముగియడంతో శుక్రవారం మండల ప్రజా ప్రతినిధులు నాయకులు స్థానిక జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య మాట్లాడుతూ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి ఐదేళ్లపాటు అభివృద్ధి పనుల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేశారన్నారు,భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొంది మండల ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య, మాజి ఎంపీటీసీ శ్రీనివాస్, మాజి సర్పంచ్ దేవిసింగ్, మాజీ ఉప సర్పంచ్ ధర్మ వీర్, సంతోష్ గౌడ్ ,దుర్గా రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం

**నాగార్జునసాగర్, జూలై 05 , మన సాక్షి :**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వం, మీడియా అంశాలపై 15 రోజుల శిక్షణలో భాగంగా శ్రీలంక దేశానికి చెందిన 30 మంది మీడియా ప్రతినిధుల బృందం శుక్రవారం నల్గొండ జిల్లా బుద్ధవనం , నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నాగార్జున కొండ లను సందర్శించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం గత నెల 24 నుండి ఈనెల 7వ వరకు హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం మన దేశానికి వచ్చింది. 15 రోజుల శిక్షణలో భాగంగా శ్రీలంక మీడియా బృందం ముందుగా హైదరాబాద్, వరంగల్, జహీరాబాద్ తదితర ప్రాంతాలను సందర్శించింది. శుక్రవారం నల్గొండ జిల్లాకు రాగా, నల్గొండ జిల్లా విజయ విహార్ వద్ద శ్రీలంక పాత్రికేయ బృందానికి మిర్యాలగూడ ఆర్డిఓ శ్రీనివాసరావు, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు పూల బొకేలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధ వనం నాగార్జున కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ,నల్గొండ జిల్లా వివరాలను ఆర్డిఓ ,ఏడీలు శ్రీలంక పాత్రికేయ బృందానికి వివరించారు. స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం, నాగార్జున కొండ సందర్శన సందర్భంగా వాటి విశేషాలను , ప్రాముఖ్యతను పాత్రికేయులకు వివరంగా తెలియజేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజినీర్ సత్యనారాయణ ప్రాజెక్టు వివరాలను తెలియజేశారు. కాగా శ్రీలంక ప్రధానమంత్రి సలహాదారులు, మీడియా %ఌ%విదేశీ వ్యవహారాలు) సుగీస్వర పి. సేనధీర నేతృత్వంలో శ్రీలంక లోని వివిధ ప్రావెన్స్ లలో పౌర సంబంధాల శాఖలో పనిచేసే అధికారులు, పాత్రికేయులు ఈ బృందంలో ఉన్నారు.డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ ఈ 15 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. కోర్సు డైరెక్టర్ గా డాక్టర్ ఆర్. మాధవి వ్యవహరించగా,ఫ్యాకల్టీ డాక్టర్ కే. సురేష్ కుమార్ శ్రీలంక బృందం తో ఉన్నారు. డిప్యూటీ తహసిల్దార్ శరత్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ బృందం వెంట ఉన్నారు .

# విద్యార్థులూ.. తస్మాత్ జాగ్రత్త!

**డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: మోకిల సిఐ వీరబాబు గౌడ్**

**శంకర్‌పల్లి: జూలై 05: (మన సాక్షి):**



డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోకిల సీఐ వీరబాబు గౌడ్ కోరారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శంకర్‌పల్లి మండలం పరిదిలోని కొండకల్, జన్వాడ గ్రామాలలో శుక్రవారం సైబర్ క్రైమ్స్, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరబాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రస్తుత కాలంలో చిన్న చిన్న విషయాలకే తీవ్ర ఒత్తిడికి గురై.. క్షణికావేశంలో మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోలేక చనిపోవాలని నిర్ణయం తీసుకుంటున్నారని.. తర్వాత తన కుటుంబ సభ్యులు ఎంత బాధ పడేది అర్థం చేసుకోవడం లేదని అన్నారు. ఎవరైనా గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగంలాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సిసి కెమెరాలు ప్రతి ఒక్కరు దుకాణాలలో, ఇండ్లలో అమర్చుకోవాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు, సైబర్ క్రైమ్ సిబ్బంది, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

## నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలి

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా



**సూర్యాపేట,జులై 05,మనసాక్షి:**

బొగ్గు గనుల వేలం పాట ఆపాలని, నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని, నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని అన్నారు. సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్వహించిందన్నారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థఅన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలికానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నదని విమర్శించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపిజిల్లా కమిటీ సభ్యులు జిల్లా పెల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, దండా వెంకటరెడ్డి, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి, మిట్టగనుపుల ముత్యాలు, పులుసు సత్యం, దేవరం వెంకటరెడ్డి , బెల్లంకొండ సత్యనారాయణ, కొప్పుల రజిత, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బొడ్డు శంకర్, పోలే బోయిన కిరణ్, కొనుకుంట్ల సైదులు,నల్లగొండ నాగయ్య,పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, సామ నర్సిరెడ్డి, మండడి శ్రీధర్, మై బి ల్లి , సైదులు, వినోద్ రెడ్డి, రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కొత్తపల్లి రేణుక, చంద్రకళ,ప్రజా సంఘాల నాయకులు ములకలపల్లి రాములు, రణపంగా కృష్ణ, షేక్ సైదా, నాగటి చిన్న రాములు, వల్లపు దాసు సాయికుమార్, షేక్ జహంగీర్, అరవపల్లి లింగయ్య,దేవరకొండ యాదగిరి, కోడి ఎల్లయ్య, మామిడి పుల్లయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కాసాని కిషోర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన జడ్పీ చైర్మన్ కి ఘన సన్మానం

**నల్లగొండ ,జూన్ 05, మన సాక్షి:**



జెడ్పీ చైర్మన్గా బండ నరేందర్ రెడ్డి ఐదు సంవత్సరాలు పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పంచాయతీరాజ్ మిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ కార్యాలయంలో ఉద్యోగ సంఘ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు బండ నరేందర్ రెడ్డిని పూలమాలలు చాలు వాళ్ళతో ఘనంగా సన్మానించి మెమొంటోళ్లు అందజేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన పదవీకాలంలో ఉద్యోగులందరి తోటి సామరస్యంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశానని తన కుసహకరించిన ఉద్యోగులకు సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో చిత్తశుద్ధితో పనిచేసిన ఉద్యోగులను ప్రోత్సహించానని న్యాయంగా దక్కాల్సిన బదిలీలు పదోన్నతులను చేపట్టానని ఉద్యోగులలో చిన్న పెద్ద తేడా లేకుండా లేకుండా గౌరవించానని తాను ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్గా ఉన్న సమయంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తాను పదవి విరమణ చేపట్టినా ఉద్యోగస్తులు తనతో అవసరం ఉంటే ఎప్పుడైనా సంప్రదించవచ్చున్నారు. పలు ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ రెడ్డి ఉద్యోగులపై అధికార దర్పం ప్రదర్శించకుండా ఉద్యోగులను తన సొంత కుటుంబ సభ్యుల వలె చూసుకున్నారని ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకున్నారని ఎవరి పట్ల ద్వేషం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా గౌరవించారాని జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కిరణ్ రెడ్డి డిప్యూటీ సి ఈవో శ్రీనివాస్ ఆనాటి ఉద్యమ సహచరులు జి వెంకటేశ్వర్లు, గోలి అమరేందర్ రెడ్డి , ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి. జిల్లా అధ్యక్షుడు రాంబాబు. పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీలు, డీఈలు, ఏఈలు ,జిల్లా పరిషత్ ఉద్యోగులు జిల్లాలోని వివిధ మండలాలలో పనిచేస్తున్న ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రజాసంఘాల విస్తరణకై నడుం బిగించండి

## - సిపిఐ శ్రేణులకు పల్లా వెంకటరెడ్డి పిలుపు

**సూర్యాపేట,జులై 05,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా వ్యాపితంగా సిపిఐ పార్టీ విస్తరణకు మరియు ప్రజా సంఘాల నిర్మాణానికి సిపిఐ శ్రేణులు ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో జరిగిన పార్టీ కార్యవర్గం మరియు కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విద్యార్థి, యువజన, రైతు, వ్యవసాయ,మహిళా, కార్మిక రంగాలను విస్తరింప చేయటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హమాలీ ట్రాక్టర్ ఆటో డ్రైవర్స్ భవన నిర్మాణ కార్మిక రంగాలను క్షేత్రస్థాయిలో నిర్మించడం ద్వారా అనేకమంది యువ నాయకులు తయారవుతారని, జిల్లాలోని అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయటం సులభతరం అవుతుందని ఆయన ఉద్బోధించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆగస్టు నెలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేయను అని ఆగస్టు 22, 23 మరియు 24 తేదీలలో హనుమకొండలో రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పల్లా వెంకటరెడ్డి తెలియజేశారు.

ఈ సమావేశానికి యల్లావుల రాములు అధ్యక్షత వహించగా, జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్ ప్రసంగించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ఉస్తేల నారాయణరెడ్డి యల్లంల యాదగిరి, ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్,బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంత రావు,పోకల వెంకటేశ్వర్లు,దేవరం మల్లీశ్వరి, అనంతుల మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, ఉప్పతల కోటమ్మ, రెమిడాల రాజు, చేపూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగంటి రమేష్ సహకారంతో పలకలు అందజేత

**వేములపల్లి,జూలై 05, మన సాక్షి:**



విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమని అంగన్వాడి టీచర్ శీలం శారద కొనియాడారు. శుక్రవారం మండలంలోని రావులపెంట అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు దాత ఓరుగంటి రమేష్ సహకారంతో 20 మంది పిల్లలకు పలకలు అందజేశారు. ఈ సందర్భంగా దాత రమేష్ మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తనవంతుగా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిత, నాగేష్ , చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సీటు కొరకు దరఖాస్తు చేసుకోండి

**అర్వపల్లి,జూలై 05,మన సాక్షి:**



మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో 70 సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామానుజనా చార్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం చదువుకున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. 100 సీట్ల గానం 30 మంది పిల్లలు ఉన్నారని మిగతా సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వసతి గృహంలో గతంలో కాలేజీ ఉండేదని విశాలమైన గదులు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, స్నానం చేసే గదులు, సమృద్ధిగా ఉన్నాయని, పిల్లలకు అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నట్లు తెలిపారు.



# మిర్యాలగూడలో బీసీ నాయకులు ముందస్తుగా అరెస్ట్

**మిర్యాలగూడ టౌన్,జూలై 05, మన సాక్షి:**

హైదరాబాదులో నిరుద్యోగ గర్జన మహా ధర్నాకు నిరుద్యోగ జేఏసీ పిలుపునివ్వడంతో మద్దతుగా తెలంగాణలో ఉన్నటువంటి ప్రజా సంఘాల మద్దతు పలకడంతో మిర్యాలగూడలో ఉన్నటువంటి బీసీ నాయకులను టూ టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులంతా ఉమ్మడిగా జేఏసీ ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం ఓటమికి ఉద్యోగాలు ఇవ్వకపోవడం కూడా ఒక కారణం అనే విషయాన్ని నేటి ప్రభుత్వం మర్చిపోవద్దని గుర్తు చేశారు.రాష్ట్రంలో రోజురోజుకీ నిరుద్యోగ యువత పెరిగిపోతుండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గత ప్రభుత్వం నుండి ఇప్పటికి ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. యువతకు 30 సంవత్సరాలు దాటినప్పటి కూడా ఉద్యోగం రాకపోవడంతో యువత పెళ్లిళ్లు కూడా చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ నోటిఫికేషన్ ,జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని అన్నారు.బీసీ నాయకులు ఉపేందర్, గంగాధర్, హరి, నవీన్, మహేష్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్

**నల్గొండ,జూలై 05,మన సాక్షి:**



జిల్లా పరిషత్ చైర్మన్ల పదవీకాలం ముగిసిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజాపరిషత్ లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జిల్లా పరిషత్తు ప్రత్యేక అధికారిగా శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు.జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు,మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఈఈ పంచాయతీ రాజ్ భూమన్న, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాసరావు, ఇతర ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను శాలువా, పూలమాలలతో స్వాగతం పలికారు.

# విద్యుత్ షాక్ తో మహిళా మృతి..!

**మాడుగులపల్లి: జూలై 5 మాసాక్షి**



విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన ఘటన మాడుగులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాములపహాడ్ గ్రామానికి చెందిన కుర్రి రేణుక భర్త రాజు అనే మహిళ ఉదయం ఇంట్లో బట్టలు అరెస్తున్న క్రమంలో ఇనుప దండానికి విద్యుత్ ప్రవహించడంతో కరెంట్ షాక్ తగిలి ఒక్కసారిగా ఇంటి బెస్మెంట్ మీద పడడంతో బేస్మెంట్ తలకు గట్టిగా తగలడంతో కింద పడిపోయి అపస్మారక స్థితిలో ఉండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించారు.ఆమెను పరిశీలించిన డాక్టర్స్ చనిపోయిందని ధ్రువీకరించారు. మృతురాలి భర్త రాజు ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందగా భార్య ఇప్పుడు చనిపోవడంతో వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆమె మరణంతో ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారు.రేణుక మరణంతో గ్రామ ప్రజలు బంధులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తలించారని తెలిపారు.

# పశువులకు ఉచిత ముద్ద చర్మ వ్యాధి టీకాలు

**రామసముద్రం జులై 05,మనసాక్షి:**



రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె పంచాయతీలోని తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో పాడిఆవులకు ఉచిత ముద్ద చర్మవ్యాధి టీకాలు పశువైద్యాదికారి దివ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, పశువైద్య శిబిరంలో పశువులకు టీకాలువేయడం జరిగింది, ఈసందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతూ పశువులకు ఈ లక్షణాలు జ్వరం కాళ్ళు దగ్గర పుండ్లు రావడం పశువులు మేత తినక పోవడం జరుగుతుందన్నారు వాటి నివారణకు టీకాలువేయడం శుక్రవారం తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. పాటుపశువులను శుభ్రంగా కడిగి మంచి ప్రదేశాల్లో ఉంచాలని సూచనలు ఇచ్చారు ఈకార్యక్రమంలో డాక్టర్ దివ్య, నాగభూషణం,మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్ దామోదర్ రెడ్డి,శివారెడ్డి బాబు, కృష్ణప్ప,రెడ్డెప్ప వెంకటరమణ,రైతులు పాల్గొన్నారు.

# వాగు కుంటలో కాలు జారిపడి తండవాసి మృతి..!

**అనంతగిరి,జులై 05,మన సాక్షి:**



అనంతగిరి మండలంపాలారం తండా గ్రామానికి చెందిన ధరావత రాములు తండ్రి శివ్లా, వయసు 75 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం అను అతను తన గేదెలను తోలుకొని పాలరం వాగు వెళ్లి మధ్యాహ్నం సమయంలో గేదెలకు నీళ్లు తాపుటకు వాగు వద్ద గల చేక్ డ్యాం కు తీసుకొని పోగా ప్రమాదవశాత్తు కాలుజారి నీళ్లలో పడి మునిగిపోయి చనిపోయినాడు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**


**నల్లగొండ ,జూలై 05, మన సాక్షి:**



నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న పానగల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని మందులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, సౌకర్యాలను, ఔట్ పేషెంట్ ,ఇన్ పేషెంట్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్, వార్డులను ఆయన పరిశీలించారు. ఆస్పత్రి ముందు ఓపెన్ డ్రైనేజ్ వల్ల వర్షాకాలంలో నీరు చేరి ఆసుపత్రిలో ఇబ్బంది కలుగుతున్నదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే చర్యలు తీసుకొని నీరు చెరకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ తో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని? ఎన్నో నెల ప్రెగ్నెన్సీ అని అడిగారు.జాగ్రత్తగా మందులు వాడాలని పౌష్టికాహారం తీసుకోవాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని, అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు .అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో గత రెండు రోజులుగా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అందువల్ల ఆసుపత్రి పరిసరాల్లో సైతం చెత్తాచెదారాన్ని తీసివేయడం, ముళ్ళపోదలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారి రూపిక, కో-ఆర్డినేటర్ బిక్షం తదితరులు ఉన్నారు .

# జడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

**సూర్యాపేట,జూలై 05,మన సాక్షి:**



జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుక్రవారం బాధితులు స్వీకరించారు. జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో ,జిల్లా కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన దృష్ట్యా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయ వెనుక ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటి స్థానంలో పూల మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వివి అప్పారావు, డిప్యూటీ సీఈఓ శిరీష, జిల్లా పరిషత్ సూపరెండెంట్లు మదన్మోహన్ రెడ్డి, శ్రీనివాసచారి, కార్యాలయ సిబ్బంది కె విజయ కుమారి, శ్రీనివాస్ , ఇతర అధికారులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు.

మనసాక్షి



# భారతీయుడు-2 రన్‌టైమ్ 3.04 గంటలు

సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ ప్రముఖ నటుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భారతీయుడు 2'సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా వస్తోంది. తాజాగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి చేసుకుంది. కొన్ని సూచనలు ఇస్తూ సెన్సార్ బోర్డు దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. 'భారతీయుడు 2' రన్‌టైమ్ ఏకంగా 3.04 గంటలు ఉంది. కొన్ని సన్నివేశాల్లో ఉపయోగించిన పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డ్ చిత్రబృందాన్ని సూచించింది. ఇంత నిడివి ఉన్న చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే అందుకు తగిన కథ, కథనాలు ఉండాలి. అయితే శంకర్ ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయన్నారు. జులై 12న ఈ సినిమా విడుదల కానుంది. ఇటీవల వచ్చిన 'యానిమల్', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలు మూడు గంటలకు పైగా రన్‌టైమ్‌తో విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి జాబితాలో కమల్ హాసన్ 'భారతీయుడు 2' చేరింది. ఆ సినిమాలన్నీ విజయం సాధించి కలెక్షన్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే 'భారతీయుడు 2'పై భారీ అంచనాలున్న నేపథ్యంలో ఈ చిత్రం కూడా మంచి వసూళ్లు సాధించడం ఖాయమని సినీప్రియులు అభిప్రాయ పడుతున్నారు. 'భారతీయుడు' 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది. సేనాపతి పాత్రలో కమల్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. అవినీతిపై ఉద్దం చేసే లక్ష్యంతో చిత్ర కథ నడవనుంది.




# అమెజాన్ కోసం రానా షో

ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తెలుగులో సినిమా చేసి చాలా కాలం అయింది. 2022 లో పవన్ కళ్యాణ్ తో చేసిన 'భీమ్లా నాయక్' తరువాత వచ్చిన 'విరాట పర్వం' విడుదలైన తరువాత, రానా తెలుగు సినిమా చెయ్యలేదు. సుమారు రెండు సంవత్సరాలకి పైగా అయింది, రానా తెలుగు సినిమా వొప్పుకొని. అయితే ఇప్పుడు రానా దగ్గుబాటి తమిళ సినిమా చేస్తున్నారు. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న 'వెట్టియాన్' లో రానా విలన్ గా నటిస్తున్నాడు. దీనికి 'జై భీం' ఫేమ్ టిజె జ్ఞానవేల్ దర్శకుడు. ఈ సినిమా చిత్రీకరణ ఇంకా కొంచెం మిగిలి వుంది అని తెలిసింది. ఇదిలా ఉండగా రానా దగ్గుబాటి ఈమధ్య చాలా చిన్న సినిమాలని ప్రోత్సహిస్తున్నాడు. ఇంతకు ముందు 'పరేషాన్' అనే సినిమాని ప్రోత్సహించినట్టుగానే ఇప్పుడు '35' అనే సినిమాకి రానా ముందుండి నడిపిస్తున్నాడు. అలాగే మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ తో ఒక సినిమా నిర్మిస్తున్నాడు రానా. ఈ సంవత్సరం ఈ సినిమా చిత్రీకరణ మొదలవుతుందని తెలుస్తోంది. ఇవి కాకుండా రానా దగ్గుబాటి అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఒక షో చేస్తున్నట్టుగా తెలిసింది. ఈ షో కి 'ది రానా కనెక్షన్' అని పిలుస్తున్నారు. ఇందులో రానా దగ్గుబాటి దక్షిణాదికి చెందిన అగ్ర నటులను ఒక దగ్గరకి చేర్చి వారితో సంభాషించనున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఇంతకు ముందు నటులతో చాలా షో లు వచ్చినా, రానా ఇది తన మార్కు వుండేటట్టుగా ఒక అద్భుతమైన కాన్సెప్ట్ తో వెళుతున్నట్టుగా తెలిసింది. ఈ షో కోసమని రామానాయుడు స్టూడియో లో ఒక సెట్ కూడా తయారవు తోంది అని వినికిడి. అలాగే కొన్ని తెలుగు సినిమాలు కూడా ఈ సంవత్సరం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇవన్నీ కాకుండా 'రానా నాయుడు' వెబ్ సిరీస్ రెండో సీజన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో తన చిన్నాన్న వెంకటేష్ తో నటిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి సీజన్ అద్భుతమైన విజయం సాధించింది.

# అసలు కథంతా ముందున్నది

కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్ , అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు.





దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.
జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. త్వరలోనే ఈ సైన్స్ ఫిక్షన్ రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టు కున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు.

# ఎన్ఆర్‌కె 21 టైటిల్‌తో

## నందమూరి కళ్యాణ్ రామ్ తాజా చిత్రం

నందమూరి కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న కొత్త చిత్రం ఎన్ఆర్‌కె 21.. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్, అశోక క్రియేషన్స్ అశోక్ వర్ధన్ ముప్పా , సునీల్ బలుసు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ పరిసరాల్లో శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ రోజు కళ్యాణ్ రామ్ జన్మదినం సందర్భంగా మేకర్స్ సినిమా నుంచి ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి కళ్యాణ్ రామ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్టర్‌లో చుట్టూ మనుషులు అగ్నికి అహుతై ఉండగా చేతిలో నిప్పుతో కళ్యాణ్ రామ్ ఉన్న లుక్‌ను విడుదల చేసారు. మీరు ఆదర్శంగా ఉండలేకపోతే భయపెట్టే వాడిలా ఉండండి' అంటూ డైలాగ్స్ ట్యాగ్ చేశారు. చిత్రంలో సాయి మంజ్రేక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, లేడీ సూపర్ స్టార్ విజయ శాంతి ఓ కీలక పాత్ర పోషిస్తుంది. వీరితో పాటు బాలీవుడ్ నటుడు సోహైల్ ఖాన్, శ్రీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.






# కుబేర రష్మిక.. రాత్రి సమయంలో అలా..

జాతీయ అవార్డు విజేత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేరా' సినిమా ప్రస్తుతం ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తిని కలిగిస్తోంది. సూపర్ స్టార్ ధనుష్ మరియు కింగ్ నాగార్జున ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా ఫినిష్ అయ్యింది. ఇక ఏషియన్, ఆమిగోస్ క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రం ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తో రూపొందుతోంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ధనుష్ మరియు నాగార్జున పాత్రల టీజర్స్ కు మంచి రెస్పాన్స్ దక్కింది.తాజాగా, ఈ సినిమాలో రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ విడుదలైంది. ఈ రోజు విడుదలైన రష్మిక ఫస్ట్ లుక్, ఆమె పాత్ర పరిచయం చేస్తూ ఉన్న వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ లుక్ లో రష్మిక తన తీరుగా సరికొత్త అవతారంలో కనిపిస్తోంది. రష్మిక ధనుష్ మరియు నాగార్జున మధ్య కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. ఆమె లుక్ కొత్తదనంతో, ఆసక్తి రేపేలా ఉంది. శేఖర్ కమ్ముల ప్రత్యేకత ఏమిటంటే, ఆయన తెరకెక్కించే సినిమాలు అందమైన విజువల్స్ తో పాటు వాస్తవికతను కలగలిపి ఉండడం. 'కుబేరా' సినిమా కూడా అందుకు మినహాయింపు కాదు. ఈ చిత్రం మైథలాజికల్ ఫార్మాట్ లో, సోషల్ డ్రామా అంశాలను కలగలిపినట్టు అనిపిస్తోంది. రాత్రి నిశ్శబ్దంలో రష్మిక పాత్ర వివిధ రహస్యాలను తెరపై ఆవిష్కరిస్తూ ఉంటాయి. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం ఈ వీడియోకి అదనపు ఆకర్షణగా నిలిచింది.ఈ సినిమాలో మరికొందరు స్టార్స్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం పాన్-ఇండియా సినిమాగా, తెలుగు, తమిళం మరియు హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించబడుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి మరియు ఆమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సునీల్ నారంగ్ మరియు పుస్కర్ రామ్ మోహన్ రావు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు.భారీ బడ్జెట్ తో నిర్మితమవుతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఒకేసారి జరుగుతున్నాయి. వరుస అప్డేట్స్ తక్ 'కుబేరా' చిత్రం మీద ఉన్న అంచనాలు ఎంతగానో పెరిగాయి. రష్మిక ఫస్ట్ లుక్ తో ఈ అంచనాలు మరింత పెరిగాయని చెప్పవచ్చు. ఇక సినిమా విడుదలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు.

# వినూత్న కథాంశంతో ..సరిపోదా శనివారం మూవీ

'సరిపోదా శనివారం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. నాని ఇందులో సూర్య అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. ఆ పాత్రకు సంబంధించిన రెండో లుక్‌ను గురువారం విడుదల చేశారు. శనివారాల్లో యాక్షన్ కోణంలో హింసాత్మకంగా కనిపించే సూర్య.. మిగిలిన రోజుల్లో ఎలా ఉంటాడన్నది ఈ ప్రచార చిత్రంతో చూపించారు. నాని ఆ పోస్టర్‌లో పక్కింటి కుర్రాడి తరహాలో బైక్‌పై చిరునవ్వులు చిందిస్తూ రావడం కనిపించింది. 'వినూత్నమైన కథాంశంతో రూపొందుతోన్న యాక్షన్ చిత్రమిది. దీంట్లో నాని పాత్ర రెండు కోణాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది' అని చిత్రవర్గాలు తెలిపాయి. ఇది ఆగస్టు 29న థియేటర్లలోకి రానుంది. సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: జి.మురళి.




Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.